అక్షర
# దర్బార్
www.aksharadarbar.com voice of the people
వెల ₹5
గురువారం 13, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :4 | పేజీలు :05

- పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిపై కోడి పందేల కేసు
- నోటీసులు జారీచేసిన పోలీసులు
- నాలుగు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం
- భూమి నాదే.. లీజుకు ఇచ్చానంటున్న ఎమ్మెల్సీ..
- సోషల్ మీడియాలో కథనాలపై సీరియస్
- లీగల్ నోటీసులు పంపిస్తానని వార్నింగ్
- కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పోచంపల్లికి ప్రత్యేక గుర్తింపు
- ఉమ్మడి జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైన ఘటన



## 19న బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశం

4లో

ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేసీఆర్



4

# కలకలం..!

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం తొల్కట్ట ఫాంహౌస్‌లో కోడి పందేలు, క్యాసినో కేసు రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపణలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పేరు తెరపైకి రావడం కలకలం రేపుతోంది. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ప్రత్యేక గుర్తింపు ఉన్న పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. హైదరాబాద్ నగర శివారులోని మొయినాబాద్ మండలం తొల్కట్టలోని ఫాంహౌజ్‌లో భారీ ఎత్తున్న నిర్వహిస్తున్న కోడి పందేలపై నిన్న రాత్రి పోలీసులు దాడి చేయడం సంచలనంగా మారింది. ఈ దాడుల్లో మొత్తం 61 మంది చిక్కగా వారి వద్ద రూ. 30 లక్షల నగదు, గ్యాంబ్లింగ్‌లో ఉపయోగించే రూ. కోటి విలువైన బెట్టింగ్ కాయిన్లు లభ్యమైన సంగతి తెలిసిందే. పోలీసులు 50 కార్లు, 80 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు.

—అక్షరదర్బార్, హైదరాబాద్

# 2016లోపే మృతి 2021లో అఫిడవిట్లు!

## బాధ్యులపై చర్యలు నిల్

**అఫిడవిట్లు అందజేశారని తహసీల్దార్ పేర్కొన్న నలుగురు వేర్వేరుగా 2016 లోపే మృతి**


- ఆ నలుగురి పేర సమాధులు. వాటిపై మృతుడి పేరు, పుట్టిన, మరణించిన తేదీలు
- 2021 నవంబర్ 15న అఫిడవిట్లు. తర్వాత సక్సేషన్ ద్వారా హక్కు కల్పించొచ్చని కలెక్టర్ కు ప్రతిపాదన
- వారసత్వ ఆస్తిగా చంద్రమ్మ పేర భూ బదలాయింపు
- న్యాయం కోసం ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- బాధ్యులైన అధికారులు, ఉద్యోగులు ఎంచక్కా విధులు




5

హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని రాంపూర్ గ్రామంలో జరిగిన వ్యవసాయ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ భాగోతంలో రెవెన్యూ అధికారుల తీరును పరిశీలిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పట్టాదారు రామచంద్రయ్య భార్య పేర ఆస్తి మార్పిడి చేస్తే తమకు అభ్యంతరం లేదని, ఇది తాము పూర్తిగా స్పృహలో ఉండి చెప్తున్న విషయమని సంద్ర ఆంధ్రయ్య, సంద్ర సాల్మన్, సంద్ర ఐలయ్య, సంద్ర గట్టుమల్లు తన ముందు హాజరై విడివిడిగా అఫిడవిట్లను అందజేసినట్లు కాజీపేట తహసిల్దార్ నివేదిక రూపొందించారు.

— అక్షరదర్బార్, హనుమకొండ




5

## కోటగుళ్ళ శిల్ప సంపదను ప్రపంచానికి చాటుతాం

- పేరిణి నృత్య గురువు సందీప్

# కేడర్ నారాజ్!

- ప్రభుత్వంపై కాంగ్రెస్ శ్రేణుల అసంతృప్తి !
- ఔత్సాహికుల ఆశలపై సర్కార్ నీళ్లు
- ఇప్పటికే గ్రామాల్లో పోటీకి సిద్ధమైన అభ్యర్థులు
- స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం
- వర్షాకాలంలో నిర్వహించే అవకాశం
- రిజర్వేషన్ల అంశం తేల్చాకే ముందుకు..



3లో

- ఓటమి భయమే కారణమంటున్న ప్రతిపక్షాలు

## మావోయిస్టు హిడ్మా కమాండర్ లొంగుబాటు

- మొత్తం 19 మంది సరెండర్ 5
- మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

## డీటీకి టోకరా

- డిప్యూటీ తహసీల్దార్‌కు సైబర్ నేరగాళ్ల గాలం
- ఏసీబీ పేరుతో ఫోన్
- రూ. 80వేలు ముట్టజెప్పిన ఆఫీసర్
- వరంగల్ జిల్లాలో కలకలం

3లో

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

# పబ్లిసిటీతో పని లేదు

- ప్రతి కాలనీని అభివృద్ధి చేస్తా..
- సమస్యలను తన దృష్టికి తేవాలి
- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- 49వ డివిజన్‌లో విస్తృత పర్యటన
- క్షేత్రస్థాయిలో సమస్యలు పరిశీలన


49వ డివిజన్‌లో సమస్యలను తెలుసుకుంటున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హన్మకొండ : ప్రజాక్షేత్రంలో ప్రజలచేత ఎన్నికైన.. నాకు పబ్లిసిటీతో పనిలేదు.. ప్రజల అవసరాలు, అభివృద్ధి ముఖ్యం.. అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్ రెవెన్యూ కాలనీ, లోటస్ కాలనీ, ప్రకాశ్ రెడ్డి, ఇందిరమ్మ కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. వీధి వీధి కలియ తిరుగుతూ నేరుగా ప్రజలతో మాట్లాడారు. ఆయా కాలనీల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అత్యవసరంగా ఉన్న కాలనీల్లో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని తెలిపారు.ప్రకాష్‌రెడ్డి పేటలో మహిళలు విద్యుత్ స్తంభం సమస్య ఉందని తెలుపగా అధికారుల దృష్టికి తక్షణమే తీసుకువెళ్లాలని స్థానిక నాయకులకు సూచించారు. ఇందిరమ్మ కాలనీలో గడిచిన పదేళ్లలో కేవలం కాలనీ పేరు చూసి పట్టించుకున్న నేతలు లేరని వాపోయారు. ఎమ్మెల్యే వెంటనే స్థానికంగా కావాల్సిన పనులను అంచనాలు వేసి తీసుకురావాలని నేతలకు తెలిపారు. అనంతరం స్థానిక డివిజన్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ బలోపేతం, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ కార్యకర్తల బాగోగులు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. దళారీ వ్యవస్థ లేకుండా నిష్పక్షపాతంగా, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా నాయకులు చూసుకోవాలని కోరారు. ప్రతిపక్ష నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగు మానస రామ్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు రాజ మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్, నాయకులు రఘుపాల్‌రెడ్డి, రాజు, కరణ్, సమద్, సతీష్, నాగరాజు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఆరువేలు మాత్రమే..

- అసత్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్..
- తెలంగాణ ఉద్యమకారుడు దామెర మొగిలి



అక్షర దర్బార్, పరకాల : రైతు భరోసా సంవత్సరానికి 6000 రూపాయలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తున్నారని తెలంగాణ ఉద్యమకారుడు దామెర మొగిలి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండు దాపాలుగా పదివేల రూపాయలు రైతులకు రైతుబంధు కేసీఆర్ ఇచ్చేవాడని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేసి 15000 రైతు భరోసా అని చెప్పి దానిని 12 వేలకు కుదించుకొని అవి కూడా సంవత్సరానికి ఒకసారి మాత్రమే 6000 మాత్రం వేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తోందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థలు నిర్వీర్యం

- నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్



అక్షర దర్బార్,కేసముద్రం: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తోందని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ విమర్శించారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలో ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో పాలకవర్గాలు ఏర్పాటు కాక అభివృద్ధి వ్యవస్థ కుంటుపడిందనే వాస్తవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించాలన్నారు. గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎన్నికల నిర్వహణకు స్పష్టమైన ప్రకటన చేయాలని రేవంత్ సర్కార్ ను ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలని కోరారు.

# రౌతు మనోహర్ ఆశయ సాధనకు ఉద్యమించాలి

## నివాళులర్పించిన సీపీఎం నాయకులు

అక్షర దర్బార్, పరకాల : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన రౌతు మనోహర్ జీవితం నేటికీ ఆదర్శం అని, ఆయన ఆశయ స్ఫూర్తి కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పరకాలలోని సిపిఎం నేత రౌతు మనోహర్ నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం, స్థూపానికి ఆయన సతీమణి, కుమారులు, రౌతు శ్రీరామ్, రమేష్, అజయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ. ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. రైతు మనోహర్ వర్ధంతి సందర్భంగా పరకాల ప్రభుత్వ పాఠశాలలో క్రీడోత్సవాలు నిర్వహించి బహుమతులు అందజేయడంతో పాటు విద్యార్థులకు, పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్ లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, డి తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ లు దామెర రాజేందర్, కోగిల చంద్రమౌళి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నక్క చిరంజీవి, హనుమకొండ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి సాయి తేజ, ప్రజా సంఘాల నాయకులు బి.సంపత్, ఆదం, కృష్ణంరాజు, సర్వేశం పాల్గొన్నారు.


# డీటీఎఫ్ కాటారం మండల కార్యవర్గం ఎన్నిక


ప్రమాణ స్వీకారం చేస్తున్న డీటీఎఫ్ మండల కార్యవర్గం

అక్షర దర్బార్, కాటారం: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) కాటారం మండలశాఖ నూతన కమిటీని మండల కేంద్రంలో గురువారం ఎన్నుకున్నారు. డీటీఎఫ్ మండలాధ్యక్షుడిగా రాజేశం, ప్రధాన కార్యదర్శిగా రాజు నాయక్, ఉపాధ్యక్షులుగా గణపతి నాయక్, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, కార్యదర్శులుగా మోహన్, సురేష్, నాగరాజు, నర్సయ్యలు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి భోజ్యా నాయక్, జిల్లా కౌన్సిలర్లు రమణారెడ్డి, ఇంద్రరేఖ, కరుణాకర్ రావు, లక్ష్మణ్ నాయక్ లు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పీఆర్సీని అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న డీఏలు, మెడికల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ క్రుష్ణవేణి, సభ్యులు సదువలయ్య, పర్వీన్ లు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి శ్రీధర్ పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ రాజు తనిఖీలు నిర్వహించగా 30 క్వింటాల బియ్యం పట్టుకోవడం జరిగింది. వాటి విలువ దాదాపు రూ.72 వేలు ఉంటుందని తెలిపారు. బియ్యాన్ని తదుపరి చర్యలు నిమిత్తం పరకాల పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో ఆర్ఎస్ఐ భాను ప్రకాష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న భక్తులు

# ఘనంగా ఆలయ వార్షికోత్సవం..

అక్షర దర్బార్, మల్హర్ : మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామంలో షిర్డీ సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహలం మధ్య భక్తులు పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాన్నదానం నిర్వహించారు.

# వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర నేత విశ్వేశ్వర్ రావు

అక్షర దర్బార్,తొర్రూరు : పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం కోసం మంజూరైన వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలని సీపీఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వర రావు, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సీపీఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు డిమాండ్ చేశారు. గురువారం డివిజన్ కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మూడు పార్టీల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయంలో ప్రజలకు అవసరమైన డిమాండ్లను సాధించడం కోసం ఉద్యమం సాగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ముఖ్యమైన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు.తొర్రూరు పట్టణంలో డ్రైనేజీ పనుల పురోగతిలో సీసీ రోడ్ల నిర్మాణాలు, తొర్రూరు పెద్ద చెరువు వద్ద నిలిచిపోయిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు బిక్షపతి, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి వీరన్న, సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్, సీపీఐ మండల కార్యదర్శి మహేందర్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్ voice of the people

గురువారం
13.02.2025
www.aksharadarbar.com



# డీటీకి టోకరా..

- డిప్యూటీ తహసీల్దార్‌కు సైబర్ నేరగాళ్ల గాలం
- ఏసీబీ పేరుతో ఫోన్ కాల్..
- రూ. 80వేలు ముట్టజెప్పిన ఆఫీసర్
- వరంగల్ జిల్లాలో కలకలం రేపిన ఘటన

అక్షరదర్బార్, వరంగల్: జిల్లాలో సైబర్ క్రైమ్ నేరాలు కలకలం రేపుతున్నాయి. కేటుగాళ్లు సామాన్య ప్రజలనే కాక అధికారులను కూడా బురిడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి ఘటనే వరంగల్ జిల్లా సంగెం మండలంలో వెలుగులోకి వచ్చింది. ఏసీబీ అధికారుల పేరుతో ఏకంగా డిప్యూటీ తహసీల్దార్‌కు కాల్ చేసిన నేరగాళ్లు రూ. 80 వేలు వసూలు చేశారు. అవినీతి నిరోధక శాఖ అధికారుల పేరు చెప్పగానే సదరు అధికారి డబ్బులు అమౌంట్ నుంచి బదిలీ చేసినట్లు తెలుస్తోంది. సైబర్ క్రిమినల్స్ ఏసీబీ అధికారుల పేర వసూళ్లకు పాల్పడుతున్న విషయాన్ని గతంలోనే గమనించిన అధికారులు ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏసీపీ అధికారులు ఎవరికీ ఫోన్ చేయరని, సైబర్ నేరగాళ్లు ఇలా వ్యవహరించి బురిడీ కొట్టిస్తారు అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచిస్తున్నారు. అయినప్పటికీ తాజాగా సంగెం మండల డిప్యూటీ తహసీల్దార్ సైబర్ నేరగాళ్లకు చిక్కి రూ. 80 వేలు సమర్పించుకోవడం సంచలనంగా మారింది. ఏసీబీకి అవినీతి అధికారులు పట్టుబడుతున్న ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకొని ఆఫీసర్లకు నేరగాళ్లు వల విసురుతున్నట్లు తెలుస్తోంది.

## సామాన్యుల పరిస్థితి ఏంటి..?

సైబర్ నేరగాళ్లు ఏసీబీ పేరు చెప్పగానే డిప్యూటీ తహసీల్దార్ ఏకంగా రూ. 80 వేలు ఇవ్వడం వెనక ఆంతర్యం ఎమిటన్న చర్చ సాగుతోంది. డీటీ తప్పిదాలను ఎత్తిచూపుతూ బెదిరించారా లేక ఏసీబీ అధికారులకు మామూలు ఇవ్వాలని డిమాండ్ చేశారా అన్న విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది. ఒకవేళ ఏసీబీ పేరు చెప్పితే చకచకా డబ్బులు వారి అకౌంట్లోకి బదిలీ చేయడం వెనక ఏదో మతలబు ఉండి ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏసీబీ తన జోలికి ఎందుకు వస్తుందని అనుమానించకుండా డిప్యూటీ తహసీల్దార్ ఠక్కున అమౌంట్ పంపించిన తీరుపై కూడా చర్చ జరుగుతోంది. డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారి సైబర్ క్రిమినల్స్ ట్రాప్ లో పడితే సామాన్యుల పరిస్థితి ఏంటన్న చర్చ జరుగుతోంది.



ఆకేరు వాగును పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

# వదలొద్దు

- అక్రమార్కులపై ఉక్కుపాదం మోపండి
- అనుమతి లేకుండా ఇసుక తరలించొద్దు
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, వరంగల్: ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లు గ్రామ శివారులోని ఆకేరు వాగును పరిశీలించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలించే వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సీపీ అదేశించారు.

# కేడర్ నారాజ్ !



- ప్రభుత్వంపై కాంగ్రెస్ శ్రేణుల అసంతృప్తి !
- ఔత్సాహికుల ఆశలపై సర్కార్ నీళ్లు
- ఇప్పటికే గ్రామాల్లో పోటీకి సిద్ధమైన అభ్యర్థులు
- స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం
- వర్షాకాలంలో నిర్వహించే అవకాశం
- రిజర్వేషన్ల అంశం తేల్చాకే ముందుకు..
- ఓటమి భయమే కారణమంటూ ప్రతిపక్షాల విమర్శలు

అక్షరదర్బార్, వరంగల్: రేపు ..మాపు.. అంటూ కొద్దికాలంగా ఊరించిన ప్రకటనలు ఉసూరుమనిపించాయి. గ్రామ పంచాయతీలతో పాటు జిల్లా, మండల పరిషత్‌లకు త్వరలోనే ఎన్నికలు ఖాయమని అంతా అనుకున్నారు. ఈనెల 15 తర్వాత ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ వస్తుందని భావించారు. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా పార్టీ నేతలు, కార్యకర్తలంతా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సంకేతాలు పంపారు. ఈక్రమంలోనే ఎన్నికల ప్రకటన కోసం ఆశగా, ఆతృతగా ఎదురుచూస్తున్న ఔత్సాహికుల ఆశలపై నీళ్లు చల్లేలా ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వానాకాలంలోనే నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా ఇచ్చిన హామీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టపరమైన చిక్కులే ప్రధాన కారణమని తెలుస్తోంది. దీంతోపాటు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలంగా లేవన్న నిఘా వర్గాల సమాచారం మేరకే ఎన్నికల నిర్వహణపై సర్కార్ వెనకడుగు వేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జోరుగా జరుగుతోంది. ఎన్నికల ఆలస్యంతో సొంత పార్టీ కేడర్ సైతం నారాజ్ అవుతుండగా ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా లేదని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

## ఇప్పట్లో తేలేనా ?

ప్రభుత్వం ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా కులగణన నిర్వహించింది. అది కూడా తప్పుల తడకగా ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మరోమారు ఈనెల ఆఖరు వరకు రీ సర్వే చేయాలని నిర్ణయించారు. దీంతో కుల గణన సర్వే ముగిసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అంటే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కుల గణన సర్వే నివేదిక ప్రవేశపెట్టి దానికి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రం దగ్గర గట్టి ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ఇవన్నీ ఇప్పట్లో తేలే పరిస్థితి కనిపించడంలేదు. మరోపక్క వచ్చే ఎండాకాలం గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉంటుందని నివేదికలు అందుతున్నాయని, ఈ పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలకు వెళ్తే ఫలితాలు ప్రతికూలంగా ఉంటాయని, వర్షాలు పడే వరకు ఎన్నికలకు దూరంగా ఉండటమే మంచిదని ప్రభుత్వంలోని పెద్దలు నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. మార్చి, ఏప్రిల్‌లో ఈ సమస్య తీవ్రంగా ఉంటుందని నిన్న జరిగిన భేటీలో సీఎం దృష్టికి తెచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే దాదాపు 2000 పైగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి పరిస్థితులు ఉన్నాయని, ఏప్రిల్ నాటికి ఈ సంఖ్య రెట్టింపు అవుతుందని అలాంటి పరిస్థితుల్లో ఓట్లకు వెళ్లకపోవడమే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సమాచారం.

# చిన్న జాతరకు భారీ ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
- వనదేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క
- మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్తజనం



వనదేవతలను దర్శించుకుంటున్న మంత్రి సీతక్క

అక్షరదర్బార్, ములుగు : రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి సీతక్క అన్నారు. తాడ్వాయి మండలం మినీ మేడారం జాతర సందర్భంగా వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వన దేవతలు సమ్మక్క సారలమ్మ దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని మంత్రి సీతక్క కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రింకింగ్ వాటర్, క్యూ లైన్లు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు జాతరపై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని అన్నారు. మినీ మేడారం జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించారన్నారు. ఇంకా రెండు రోజుల పాటు సాగే జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మంత్రి వెంట ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ఉన్నారు.

## కాజీపేట పోలీస్ స్టేషన్ తనిఖీ

కాజీపేట పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతోపాటు సిబ్బంది ఇన్స్ స్పెక్టర్ కార్యాలయం పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీశారు. నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

# సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి

- బంజారాల ఆరోగ్య దైవం సంతు సేవాలాల్
- లంబాడీల ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి ప్రవీణ్ నాయక్



అక్షరదర్బార్, డోర్నకల్: బంజారా ఉద్యోగులకు సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలని లంబాడీల ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు. బంజారాల ఆరోగ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటిస్తే బంజారా ఉద్యోగులు తమ ఆరాధ్య దైవానికి ఘనంగా నివాళులు అర్పించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. బంజారా ఉద్యోగులకు సెలవు ప్రకటించడం వలన వారి మనోభావాలు దెబ్బతినకుండా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. మరిపెడ మండల కేంద్రంలో ప్రవీణ్ నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అందరి దేవుళ్ళను గౌరవించాలి అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ గొప్ప వ్యక్తి అని, ఆయన బోధనలు నేటికీ మనకు మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. ఒక పని మొదలుపెడితే అది పూర్తయ్యే వరకు వదలకూడదు అనే సేవాలాల్ సందేశాన్ని వారు గుర్తు చేశారు.

గురువారం
13.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# కలకలం..!

- పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిపై కోడి పందేల కేసు
- నోటీసులు జారీచేసిన పోలీసులు
- నాలుగు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం
- భూమి నాదే.. లీజుకు ఇచ్చానంటున్న ఎమ్మెల్సీ..
- సోషల్ మీడియాలో కథనాలపై సీరియస్
- లీగల్ నోటీసులు పంపిస్తానని వార్నింగ్
- కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పోచంపల్లికి ప్రత్యేక గుర్తింపు
- ఉమ్మడి జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైన ఘటన



అక్షరదర్బార్, హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం తొల్కట్ట ఫాంహౌస్‌లో కోడి పందేలు, క్యాసినో కేసు రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపణలు సృష్టిస్తోంది. ఈ కేసులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పేరు తెరపైకి రావడం కలకలం రేపుతోంది. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ప్రత్యేక గుర్తింపు ఉన్న పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేయడం హాట్‌టాపిక్‌గా మారింది. హైదరాబాద్ నగర శివారులోని మొయినాబాద్ మండలం తొల్కట్టలోని ఫాంహౌజ్‌లో భారీ ఎత్తున్న నిర్వహిస్తున్న కోడి పందేలపై నిన్న రాత్రి పోలీసులు దాడి చేయడం సంచలనంగా మారింది. ఈ దాడుల్లో మొత్తం 61 మంది చిక్కగా వారి వద్ద రూ. 30 లక్షల నగదు, గ్యాంబ్లింగ్‌లో ఉపయోగించే రూ. కోటి విలువైన బెట్టింగ్ కాయిన్లు లభ్యమైన సంగతి తెలిసిందే. పోలీసులు 50 కార్లు, 80 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఎక్కువ మంది వ్యాపారులే. పోలీసులు వస్తున్న సమాచారం అందుకున్న కొందరు పరారయ్యారు. దీంతో పరారైన వ్యక్తులు ఎవరనేదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే ఈ ఫాంహౌజ్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిది కావడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయమైంది.

### రాజకీయ కుట్ర..

కోడి పందేల కేసులో పోలీసుల నోటీసులు జారీ చేయడంపై ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. రాజకీయంగా దెబ్బతీసేందుకు కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈమేరకు మీడియాకు లేఖ విడుదల చేశారు. 2018లో తొల్కట్ట గ్రామంలోని సర్వే నంబర్ 165లో 10 ఎకరాల గుంట భూమిని సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేశానన్నారు. ఆ ప్రాపర్టీ కొనుగోలు చేసినప్పటి నుంచి నా తరుపున భూమికి సంబంధించిన అన్ని వ్యవహారాలను మేనల్లుడు జ్ఞాన్‌దేవ్ రెడ్డి చూసుకుంటున్నాడన్నారు. మీడియాలో వస్తున్నట్లు సదరు భూమిలో ఎటువంటి ఫాంహౌస్ కానీ, గెస్ట్ హౌస్‌కానీ లేవన్నారు. తన ప్రమేయం లేకుండా సదరు తోటను రమేష్ కుమార్‌రెడ్డి అనే వ్యక్తికి కౌలుకి ఇచ్చినట్లు నిన్న సంఘటన జరిగిన అనంతరం మేనల్లుడిని విచారించగా తెలిసిందన్నారు. నిన్నటి వరకు ఈ విషయం తన దృష్టికి రాలేదన్నారు. నిన్న మీడియాలో వచ్చిన వార్తలు చూసిన తర్వాతే తోటకు సంబంధించిన ఈ విషయాలన్నీ తెలిశాయన్నారు. వాటితో తనకు ఎటువంటి ప్రమేయం లేదన్నారు. ఇట్టి విషయంలో సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నిన్ననే పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. మీడియాలో వస్తున్నట్లు తోటలో ఏమైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగి ఉంటే వాటికి తనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఆ సంఘటన జరిగిన రోజు హైదరాబాదులో లేనని, వరంగల్‌లో ఎల్లమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నానని అన్నారు. కేవలం రాజకీయంగా ఇబ్బంది పెట్టడానికే కొందరు తనపై దుష్ప్రచారం మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేవలం భూమి యజమానిని కాబట్టే వివరణ ఇవ్వాల్సిందిగా పోలీసులు నోటీసు ఇచ్చారన్నారు. ఈ కేసు విచారణలో పోలీసులకు అన్ని విధాలుగా పూర్తి సహకారాన్ని అందిస్తానని పోచంపల్లి లేఖలో పేర్కొన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా అసత్య కథనాలు ప్రసారం చేయొద్దని కోరిన ఎమ్మెల్సీ సోషల్ మీడియాలో తనపై ప్రచారం చేస్తున్న వ్యక్తులకు లీగల్ నోటీసులు పంపిస్తానని వార్నింగ్ ఇచ్చారు.



## నూతన వధూవరులకు పుట్ట మధు ఆశీర్వాదం

అక్షర దర్బార్, కాటారం :కాటారం మండలకేంద్రంలోని తెనుగువాడలో కాటారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్ అన్న కూతురు ఆరాధ్య –ప్రశాంత్ ల వివాహం జరగ్గా ఆ వేడుకలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరయ్యాడు.ఈ సందర్భంగా పుట్ట మధు నూతన వధూవరులని అక్షింతలు వేస్తూ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేసాడు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్,నాయకులు జక్కు రాకేష్, శ్రావణ్, రామిళ్ల రాజు, వంగల రాజేంద్ర చారి పాల్గొన్నారు.

## 19న బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేసీఆర్

అక్షరదర్బార్, హైదరాబాద్: ఈనెల 19న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం జరగనుంది. తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 1 గంటకు ఈ సమావేశం ప్రారంభంకానుంది. పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో పాటు జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసనమండలి, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జులు హాజరుకానున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణతోపాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణంపై విస్తృతస్థాయిలో చర్చించనున్నట్లు సమాచారం.

## మొత్తం ఓటర్లు 3,72,646

- జిల్లాలో పోలింగ్ కేంద్రాలు 631
- హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి
- రాజకీయ పార్టీలకు జాబితా అందజేత

అక్షరదర్బార్, హన్మకొండ: రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు గురువారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జడ్పీ సీఈవో విద్యాలత అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 631 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మొత్తం ఓటర్లు 3,72,646 మంది ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు 181722 ఉన్నారని, మహిళా ఓటర్లు 190872 మంది, ఇతరులు 2 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఈవీ శ్రీనివాస్ రావు, నేహాల్, బీఆర్ఎస్ నుండి ప్రవీణ్ కుమార్, బీజేపీ నుండి నిశాంత్, వైసీపీ నుండి రజినికాంత్, టీడీపీ నుండి లక్ష్మణ్ తదితరుల తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి


### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

అక్షర దర్బార్,శాయంపేట : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలల్లో గులాబీ జెండా ఎగరాలని, అందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కార్యకర్తలకి పిలపునిచ్చారు. పరకాల పట్టణంలోని జీఎంఆర్ గార్డెన్ లో శాయంపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులు పోటీకి సిద్ధంగా ఉండాలని, గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. కులగణన పేరుతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకి అందకుండా చేస్తున్నారని, పొంతన లేని సమాధానాలతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

### బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

#### మాజీ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి

బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త పనిచేయాలని సూచించారు. శాయంపేట మండలంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని పిలపునిచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, "ఆరు" గ్యారంటీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని, ఇంత దిక్కుమాలిన ప్రభుత్వం మరొకటి లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ శాయంపేట మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, మాజీ సర్పంచ్ అరకిళ్ల ప్రసాద్, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు కొమ్మల శివ, గోవిందపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు దాసి శ్రవణ్ కుమార్, యూత్ నాయకులు బేరుగు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, కరణ్ బాబు, దైనంపల్లి సుమన్, గజ్జి రాజు, గజ్జి రమేష్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు





కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జ్యోతి

అక్షర దర్బార్ voice of the people

గురువారం
13.02.2025
www.aksharadarbar.com



# 2016లోపే మృతి 2021లో అఫిడవిట్లు!

## బాధ్యులపై చర్యలు నిల్

- అఫిడవిట్లు అందజేశారని తహసీల్దార్ పేర్కొన్న నలుగురు వేర్వేరుగా 2016 లోపే మృతి
- ఆ నలుగురి పేర సమాధులు. వాటిపై మృతుడి పేరు, పుట్టిన, మరణించిన తేదీలు
- 2021 నవంబర్ 15న అఫిడవిట్లు. తర్వాత సక్సేషన్ ద్వారా హక్కు కల్పించొచ్చని కలెక్టర్ కు ప్రతిపాదన
- వారసత్వ ఆస్తిగా చంద్రమ్మ పేర భూ బదలాయింపు
- న్యాయం కోసం ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- బాధ్యులైన అధికారులు, ఉద్యోగులు ఎంచక్కా విధులు




అక్షరదర్బార్, హనుమకొండ : హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని రాంపూర్ గ్రామంలో జరిగిన వ్యవసాయ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ భాగోతంలో రెవెన్యూ అధికారుల తీరును పరిశీలిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పట్టాదారు రామచంద్రయ్య భార్య పేర ఆస్తి మార్పిడి చేస్తే తమకు అభ్యంతరం లేదని, ఇది తాము పూర్తిగా స్పృహలో ఉండి చెప్తున్న విషయమని సంద్ర ఆంధ్రయ్య, సంద్ర సాల్మన్, సంద్ర ఐలయ్య, సంద్ర గట్టుమల్లు తన ముందు హాజరై విడివిడిగా అఫిడవిట్లను అందజేసినట్లు కాజీపేట తహసిల్దార్ నివేదిక రూపొందించారు. లిఖితపూర్వక అంగీకారం కోసం వారి అఫిడవిట్లు తీసుకున్నట్లు పేర్కొన్న తహసిల్దార్ ఓకే చేసిన అఫిడవిట్లపై అప్పటి జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపారు. పట్టాదారుగా ఉన్న రామచంద్రయ్య మరణించినందున ప్రస్తుతం బతికున్న ఆయన భార్య చంద్రమ్మ పేరుతో పట్టాదారు పాసు బుక్ ఇచ్చి వారసత్వం (సక్సేషన్) ద్వారా హక్కు కల్పించవచ్చని ప్రతిపాదించారు. నివేదిక పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆస్తికి హక్కుదారుగా గుర్తించి సక్సేషన్ ఆస్తిగా ఆమె పేర మార్చడం జరిగింది.

### - 2016కు ముందే మృతి

తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు పంపిన సక్సేషన్ నివేదికలో పేర్కొన్న నలుగురిలో ఒకరు కూడా బతికి లేక పోవడం విశేషం. ఆ నలుగురు కూడా 2016 లోపే వేరువేరు సమయాల్లో చనిపోయారు. సంద్ర గట్టుమల్లు 2006 మార్చి 3న, సంద్ర ఐలయ్య 2013 డిసెంబర్ 6న, సంద్ర ఆంధ్రయ్య 2015 జనవరి 23న, సంద్ర సాల్మన్ 2016 డిసెంబర్ 15న మరణించారు. గుర్తుగా వీరి కుటుంబ సభ్యులు తమ సంప్రదాయం ప్రకారం సమాధులు నిర్మించారు. ఆ సమాధులపై వారి పేరు, పుట్టిన మరణించిన తేదీలను స్పష్టంగా రాశారు. అయితే భూమి బదలాయింపులో అభ్యంతరం లేదని ఈ నలుగురు తన ఎదుట 2021 నవంబర్ 15న హాజరై స్వయంగా అఫిడవిట్లు అందజేసినట్లు తహసిల్దార్ నివేదికలో తెలిపారు. 2016 లోపు మరణించిన వారు 2021లో ఎలా బతికి వచ్చారనేది చర్చనీయమైంది.

### - చంద్రమ్మ నుంచి ప్రభాకర్ కు...

రెవెన్యూ అధికారుల సహకారంతో భూ బదలాయింపు తతంగాన్ని పక్కా ప్లాన్ తో భూ కబ్జాదారులు చంద్రమ్మ పేర మార్పిడి జరిగిన 1.19 ఎకరాల భూమిని వెంటనే మరొకరికి అమ్మేశారు. వృద్ధురాలైన చంద్రమ్మ అనారోగ్యం పాలు కావడం గుర్తించి ఆలస్యం చేయకుండా ఆ భూమిని సేల్ డీడ్ ద్వారా ప్రభాకర్ పేరుతో మార్చేసుకున్నారు. ఆ తర్వాత కొద్ది రోజులకే చంద్రమ్మ 2022లో మరణించారు. ఆత్మలు సంతకాలు చేసి, సమాధులు సాక్ష్యంగా నిలిచిన ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులకు రూ.లక్షలు సమకూరినట్లు తెలిసింది. తమకు అన్యాయం జరిగినట్టు తెలియగానే బాధితులు ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. న్యాయం చేస్తామని చెప్తున్న ఉన్నతాధికారు లు ఇందుకు బాధ్యులైన రెవెన్యూ శాఖలోని తహసీల్దార్ సహా ఇతరులెవరిపైనా ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. బాధ్యులని ఆరోపణలు ఎదుర్కొన్న తహసీల్దార్, ఉద్యోగులు ఎంచక్కా విధులు నిర్వహిస్తున్నారు.

# మావోయిస్టు హిడ్మా కమాండర్ లొంగుబాటు

- మొత్తం 19 మంది సరెండర్
- మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

అక్షర దర్బార్, భద్రాది జిల్లా : మావోయిస్టులకు మరో భారీ దెబ్బ పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఆపరేషన్ సక్సెస్ అయింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట 19 మంది మావోయిస్టులు గురువారం లొంగిపోయారు. వీరిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా కమాండర్‌గా వ్యవహరిస్తున్న పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ మొదటి బెటాలియన్‌కు చెందిన ముగ్గురు సభ్యులున్నారు. పోరాడలేక అలసిపోయామని, సాధారణ జీవితం గడిపేందుకే లొంగిపోయినట్లు మావోయిస్టులు చెబుతున్నారు. ఈ మేరకు జనజీవన స్రవంతిలో కలిసే మావోలకు ఆపరేషన్ చేయూత పేరిట ప్రత్యేక సరెండర్ పాలసీని కేంద్ర ప్రభుత్వం అమలుచే చేస్తోంది. ఇందులో భాగంగానే ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు కొంతమంది తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వారిలో సౌత్ బస్తర్ డీవీసీఎం నరోటి మనీష్ అలియాస్ ఆకాష్ ఉండగా అతనిపై రూ. 8 లక్షల రివార్డు ప్రకటించింది ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం. లొంగిపో యిన వారిలో పీఎల్జీఏ మొదటి బెటాలియన్ కు చెందిన మడివి నంద, మడివి హండా, మడివి హడమ సహా పలువురు సెంట్రల్ కమిటీ మెంబర్లకు గార్డుగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు. ఇక పలు విధ్వంసకర ఘటనల్లో కీలకపాత్ర పోషించిన 19 మంది మావోయిస్టులు ఆ పార్టీ సభ్యుల సరెండర్ లో కీలకపాత్ర పోషిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం పోలీసులు తెలిపారు. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు 78 మంది మావోయిస్టుల ను సరెండర్ చేసి 64 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# పింక్ బుక్ మెయింటెన్ చేస్తున్నం

- లెక్కలతో సహా ఇంతకింత చెల్లిస్తం
- కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక
- కార్యకర్తలందరికీ పార్టీ అండగా ఉంటుందని హామీ
- రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారని మండిపాటు



అక్షరదర్బార్, జనగామ : తమ పార్టీ నాయకులను అధికార కాంగ్రెస్ వేధిస్తోందని, తాము కూడా పింక్ బుక్ మెయింటెన్ చేస్తున్నామని, అధికారంలోకి వచ్చాక తప్పకుండా తిరిగి చెల్లిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ట్విట్టర్‌లో ఎవరైనా కామెంట్ పెట్టినా, ఫేస్‌బుక్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ పెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్ చేస్తే చాలు పోలీసులు ఇంటికి వచ్చి అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. వేధింపులకు సంబంధించి లెక్కలు ఎలా రాయాలో, ఉద్యమాలు ఎలా చేయాలో తమకు జయశంకర్ సార్ నేర్పించారని తెలిపారు. కార్యకర్తలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

### చేతులు దులుపుకుంది

బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి, కేంద్రానికి పంపించి చేతులు దులుపుకుందని కవిత ఆరోపించారు. అసెంబ్లీలో ఒక్క బిల్లు కాకుండా, మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యలో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, ఉద్యోగాల్లో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరొక బిల్లు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ మేరకు బీసీలకు రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లును తీసుకు రావాలని కోరారు. బిల్లు పెట్టిన వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తేనే ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధ్యమవుతాయని ఆమె అన్నారు. జాప్యం చేసి ఇతరులు కోర్టులకు వెళ్లే అవకాశం ఇవ్వవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ ఉద్యమాలతో దిగొచ్చిన ప్రభుత్వం బీసీ బిల్లు పెడతామని ప్రకటించిందని గుర్తు చేశారు. ఇది బీసీలందరి విజయమని ఆమె వ్యాఖ్యానించారు. కుల గణనకు మరోసారి అవకాశం ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఇందుకు నెల రోజుల సమయం ఇవ్వాలని ఆమె సూచించారు.

# కోటగుళ్ళ శిల్ప సంపదను ప్రపంచానికి చాటుతాం

- పేరిణి నృత్య గురువు సందీప్

అక్షరదర్బార్, ములుగు: కోటగుళ్ళ శిల్ప సంపదను ప్రపంచానికి చాటి చెప్పేందుకే పేరిణి నృత్యం చిత్రీకరిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన పేరిణి నృత్య గురువు సందీప్ అన్నారు. కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో పేరిణి నృత్యాలను గురువారం చిత్రీకరించారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సహకారంతో గురువు పేరిణి సందీప్ ఆధ్వర్యంలో 20 మంది కళాకారులు డైరెక్టర్ శ్రవణ్ విక్టరీ ఏపూరి పర్యవేక్షణలో 50 నిమిషాల నిడివితో పేరిణి నృత్యాలను చిత్రీకరించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కోటగుళ్లను ఎంపిక చేసి నూతన అంశాలను ప్రాతిపదికగా పేరిణి ప్రాముఖ్యతను భావితరాలకు అందించేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సందీప్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కాకతీయుల శిల్ప సంపదను పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915